శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## పోటీ పరీక్షల్లో నారాయణ సంస్థల విద్యార్థులే ముందంజ



**నెల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ మెడికల్ అకాడమి నుంచి 2024 నీట్ పరీక్షల్లో దాదాపు 350 మందికి పైగా విద్యార్థులు సీట్లు సాధించి, నారాయణ విద్యాసంస్థల విద్యార్థులే ముందంజలో ఉండటం అభినందనీయమని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని నారాయణ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఆడిటోరియంలో 2024 నీట్ పరీక్షల సక్సెస్ మీట్ నిర్వహించిన సందర్భంగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయ భాస్కర్‌రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 నీట్‌లో జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన మెడికల్ కళాశాలల్లో ప్రవేశాలు సాధించేందుకు నారాయణ మైక్రో షెడ్యుల్స్, ఎర్రర్ అనాలసిస్, పేపర్ డిస్కషన్స్, లాంటి ప్రణాళికలు, జాతీయ స్థాయి మెటీరియల్, సమర్థవంతమైన అధ్యాపకుల బృందం చేసిన కృషేనని ఆయన కొనియాడారు. ఎలాంటి ఎంట్రన్స్ ఎగ్జామ్స్ అయిన నారాయణ సంస్థల్లో చదువుకున్న విద్యార్థులు విజయకేతనం ఎగురవేయడం సర్వసాధారణం అని గర్వంగా చెప్పవచ్చున్నారు. అనంతరం మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్ జయకుమార్ రాయుడు, డీన్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, ఏజీఎంలు, పెంచలరెడ్డి, హజరత్‌నాయుడు, గురవయ్య, కృష్ణారెడ్డి, పద్మారెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరం



**నెల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** అమరజీవి ప్రాణ త్యాగంతోనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని పీఎస్‌ఆర్ బస్టాండ్ వద్ద శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి చంద్రమోహన్‌రెడ్డి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనకు తన ప్రాణాలను పణంగా పెట్టి ఆత్మార్పణం చేసుకున్న పొట్టి శ్రీరాములు త్యాగాలు రాష్ట్ర చరిత్రలో అజరామరంగా నిలిచిఉంటాయని అన్నారు. రాష్ట్ర అవతరణ, దేశ స్వాతంత్ర్య సమరంలో ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకమని, ఇదే స్ఫూర్తితో ఆ మహనీయుని ప్రాణ త్యాగంతో ఏర్పడిన రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కూడా కృషి చేయాలని సోమిరెడ్డి పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు మన జిల్లా వాసి కావడం మనందరి గర్వకారణమని అన్నారు. గొప్ప చరిత్ర గల ఈ జిల్లాలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుస్తూ పొట్టి శ్రీరాములు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా మొదలైన ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారన్న పొట్టి శ్రీరాములు వంటి వారు 11 మంది అనుచరులు ఉంటే కేవలం ఒకే ఒక్క సంవత్సరంలో బ్రిటీష్ రాజ్యాం నుంచి భారతావనికి స్వాతంత్ర్యం తీసుకునే వాడిని అన్న మహాత్మాగాంధీ వ్యాఖ్యలు పొట్టి శ్రీరాములు పోరాటపటిమ, దేశ భక్తికి నిదర్శనంగా పేర్కొన్నారు. అలాగే పొట్టి శ్రీరాములుకి నెల్లూరు జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉందని, సమాజంలో దళితుల ఉద్దరణ కోసం సహపంక్తి భోజనాలు, ఆలయాల ప్రవేశం వంటి అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. ఆ మహనీయుని త్యాగాలను యావత్ జాతి ఎప్పటికి చిరస్థాయిగా గుర్తుంచుకుంటుందని సోమిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి అర్పించిన మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** శ్రీపొట్టి శ్రీ రాములు వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు గారి విగ్రహానికి, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ పూలమాలలు వేసి ఆదివారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఆరాధ్యులు తెలుగు ప్రజల కోసం, ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన వారు అమరజీవి పొట్టిశ్రీరాములు అని తెలియజేశారు. వారు చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ వారికీ ఘన నివాళి అర్పించడం జరిగింది అన్నారు. యువత పొట్టిశ్రీరాములు గారు చూపిన మార్గాన్ని ఆచరించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్యా వైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం మేయర్, కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేసి అమరజీవిగా నిలిచిన శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకై ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని "ఆత్మార్పణ దినము" కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి మేయర్, కమిషనర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంటరానితన నిర్మూలన, సమసమాజ స్థాపన, దళితుల దేవాలయాల ప్రవేశానికై జీవిత చరమాంకం వరకు పోరాడిన అభ్యుదయవాది అని పొట్టి శ్రీరాములును మేయర్, కమిషనర్ కొనియాడారు. స్వతంత్ర భారత దేశ సాధనకై గాంధీ మహాత్ముడు చూపిన అహింసా మార్గంలో పయనించిన మహనీయులు పొట్టి శ్రీరాములని, వారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించుకోవడం మన అదృష్టంగా భావించుకోవాలని ప్రశంసించారు. అనంతరం నగర పాలక సంస్థ వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్తార్ బాషా, నగరపాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్ల, ఇంజనీరింగ్ డి.ఈ రఘు రామ్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుజాతి మర్చిపోకూడని వ్యక్తి పొట్టి శ్రీరాములు



**నెల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త -వైద్యం** తెలుగుజాతి మర్చిపోకూడని వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములని, తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆత్మార్పణ దినోత్సవం గా ప్రకటించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకోబడుతుందని అన్నారు. సమాజంలో మార్పు కోసం అంటరానితనం పై బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. తెలుగు వారికి ఒక రాష్ట్రం ఉందంటే అది పొట్టి శ్రీరాములు చేసిన కృషి వల్లే అని అన్నారు. తెలుగుజాతి మర్చిపోకూడని వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ప్రతి ఒక్కరం ఇలాంటి మహానుభావుల చరిత్రను మన బిడ్డలకు తెలపాలని సూచించారు.

## అమరజీవికి ఘన నివాళి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** తెలుగు భాష మాట్లాడేవారి కోసం త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఘన నివాళి అర్పించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని ఆయన నివాసంలో శ్రీ పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆత్మార్పణ దినంగా నిర్వహించడం, ఆయన సేవలను దక్కిన గౌరవమన్నారు. స్వతంత్ర భారతదేశ సాధనకై గాంధీ మహాత్ముడు చూపిన అహింసా మార్గంలో పయనించిన మహనీయులు పొట్టి శ్రీరాములని అన్నారు.

## నిరుద్యోగరహిత నెల్లూరు జిల్లా మా లక్ష్యం

**వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకగా ప్రారంభమైన మెగా జాబ్ మేళా**
**జ్యోతి ప్రజ్వలన చేసిన వేమిరెడ్డి దంపతులు**
**జాబ్ మేళాలో పాల్గొనేందుకు విపిఆర్ కన్వెన్షన్‌కు వేలాదిగా తరలివచ్చిన యువత**
**ప్రతి మూడు నెలలకోసారి మెగా జాబ్ మేళా నిర్వహిస్తాం**
**100కు పైగా ఐటి, నాన్ ఐటి కంపెనీల భాగస్వామ్యం టాటా కన్సల్టెన్సీ వారి స్కిల్ సెంటర్ ద్వారా యువతకు శిక్షణ**
**ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లాను నిరుద్యోగ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు తెలిపారు. ఆదివారం వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనుపర్తిపాడులోని విపిఆర్‌కన్వెన్షన్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత కోసం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను వేమిరెడ్డి దంపతులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వారి వారి విద్యార్హతలు తగ్గ ఉద్యోగం రావాలని కోరుకుంటున్నాన్నారు. మూడు నెలలకు ముందు నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు దక్కాయన్నారు. ఈ సారి 100 కు పైగా ఐటి, నాన్ ఐటి కంపెనీలు ఎంప్లాయ్‌మెంట్ ఇస్తున్న నేపథ్యంలో మరింత ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముం దన్నారు. ఉద్యోగావకాశాలు రాని యువతీ యువ కులు నిరుత్సాహ పడొద్దని హితవు పలికారు. జాబ్ మేళా నిరంతర ప్రక్రియ అని, ప్రతి మూడు నెలలకు జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేసే సామాజిక సేవలో భాగంగా నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నది కళ్ళలో ఆనందం చూడాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశయమన్నారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశం రాని వారెవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. టాటా కన్సల్టెన్సీ వారు తమ స్కిల్ సెంటర్ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, వారి సూచనలు పాటించి మరో మూడు నెలల తరువాత నిర్వహించే జాబ్ మేళాలో అవకాశాలు దక్కించు కోవచ్చన్నారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించి జాబ్ మేళాకు వచ్చిన యువతతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తనయులు అర్జు న్ రెడ్డి, నీలిమా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మణ నాయు డు, నెల్లూరు డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, తెలుగుదేశం నాయకులు బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోలాహలంగా పోలీస్ క్రీడా పోటీలు

**నెల్లూరులో ప్రారంభించిన జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్**





**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా వార్షిక పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ 2024అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక పోలీస్ కవాతు మైదానంలో ఆదివారం ఉదయం జిల్లా యస్పి జి. కృష్ణకాంత్ ఈ పోటీలను ప్రారంభించారు. తొలుత పావురాలు, త్రివర్ణ పతాకానికి గుర్తుగా బెలూన్ లను గాల్లోకి వదిలి, స్పోర్ట్స్ టార్చ్ ను వెలిగించి 2 రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్ ను లాంఛనంగా ఎస్పీ ప్రారంభించారు. క్రీడల్లో పాల్గొనే 5 సబ్ డివిజన్లు, ఏఆర్, హోం గార్డ్స్, డిపిఓ అధికారులు, సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మనం చేసే నిరంతర విధులలో ఒత్తిడిని తగ్గించడానికి, క్రీడాస్ఫూర్తిని పెంచడానికి, పోటీతత్వం, క్రమశిక్షణకు క్రీడలు చాలా దోహదం చేస్తాయన్నారు. అందరూ నిత్యజీవితంలో క్రీడలకు ప్రాధాన్యతని వ్వాలని, క్రీడలతో మానసిక ప్రశాంతతో పాటు చక్కటి ఆరోగ్యం చేకూరుతుందని పేర్కొన్నారు. గెలుపోటములు ముఖ్యం కాదని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని, జయాపజయాలు అనేవి అనుకూల, ప్రతికూల పరిస్థితులతో ముడిపడి ఉన్నాయని, కానీ క్రీడా స్ఫూర్తితో మనం చివరి వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. క్రీడలు ఒక ఆటవిడుపుగా ఉండాలని, సోదరభావంతో, ఆహ్లాదకరంగా, ఆరోగ్యవంతమైన పోటీతత్వంతో వ్యవహరించి, సహృద్భావ వాతావరణంలో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ క్రీడా పోటీల్లో భాగస్వామ్యులు అవుతున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అనంతరం వాలీ బాల్ ఆడిన ఎస్పీ క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని నింపే ప్రయత్నం చేశారు. 800 మీటర్స్ ఫైనల్స్ లో విజేతలైన వారికి ఎస్పీ బహుమతులు అందజేశారు. 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 4/100 మీటర్స్ రిలే, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్, షాట్ పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్, కబడ్డీ, బ్యాడ్మింటన్, క్యారమ్స్, క్రికెట్, టగ్ ఆఫ్ వార్ మొదలగు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, అడిషనల్ యస్.పి.(ఎ.ఆర్) మునిరాజ , ఏవో చంద్రమౌళి , జిల్లాలోని అందరూ పోలీస్ అధికారులు, అన్ని పోలీస్ విభాగాల సిబ్బంది పోలీస్ అసోయేషన్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

## బుచ్చిలో ఘనంగా అమరజీవి వర్ధంతి



**బుచ్చి డిసెంబర్ 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో చెన్నూరు రోడ్డులోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఘనంగా అమరజీవి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని అమరజీవి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం బలిదానం చేసిన మహనీయుడు అమరజీవి అని వారు కొనియాడారు. ఆయన చేసిన త్యాగ ఫలమే నేటి మనకు భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పాడ్డాయని చెప్పారు. అనంతరం పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ వారు హాస్టల్ విద్యార్దులకు పరిక్ష అట్టలు, పెన్నులు, జామింట్రీ బాక్స్‌లు అందజేశారు. అలాగే జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ కూడా అమరజీవికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, టౌన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ, జనసేన నాయకులు మాదవ్, అమరజీవికి నివాళులర్పించారు. అసోసియేషన్ అద్యక్షుల, దర్శి బాల నరసింహరావు, సెక్రటరీ, కృష్ణం సురేష్, ట్రెజరర్ అచ్యుత బాలయ్య, అసోసియేషన్ మెంబర్లు తిరివీధి రాధాకృష్ణయ్య, దర్శి చిన్న నరసింహరావు, ఇనుగూరు సుబ్బారావు, పచ్చిపులుసు సుమన్, రాచూరు లక్ష్మణ, పూటుకూరు రాఘవులు, గుబ్బా సూర్యనారాయణ, పరిటాల అవినాష్, మహేష్, ఆర్యవైశ్య మండలాద్యక్షులు మాల్యాద్రి, సివిఆర్, రాచూరు శ్రీనివాసులు ,వార్డన్ మాల్యాద్రి ఉపాధ్యాయుడు గండికోట సుధీర్‌కుమార్ , పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరం

**అమరజీవి ప్రాణ త్యాగంతోనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు**
**ఆ మహనీయుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి**
**జిల్లాకు ఆ ధన్యజీవి పేరు పెట్టడం మనందరికి గర్వకారణం**
**జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి**
**ఆత్మార్పణ దినోత్సవం**





**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్ర సాధనకు తన ప్రాణాలను పణంగా పెట్టి ఆత్మార్పణం చేసుకున్న పొట్టి శ్రీరాములు త్యాగాలు రాష్ట్ర చరిత్రలో అజరామరంగా నిలిచి ఉంటాయని జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అన్నారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆత్మార్పణ దినోత్సవాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ ఉదయ భాస్కరరావు, పలువురు జిల్లా అధికారులు శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తొలుత పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి చేపట్టిన నిరాహార దీక్ష, స్వాతంత్ర్య సంగ్రామంలో పొట్టి శ్రీరాములు పాత్ర మొదలైన అంశాలతో సమాచార, పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక వీడియోను జాయింట్ కలెక్టర్, అధికారులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆత్మకూరు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అద్భుతంగాదేశ భక్తి గీతాలను ఆలపించి ప్రతి ఒక్కరిలో కూడా దేశభక్తి భావాన్ని, దేశ గౌరవాన్ని పెంపొందించిన సంగీత ఉపాధ్యాయురాలు అనూష, విద్యార్థులను జెసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరమన్నారు. రాష్ట్ర అవతరణకు, దేశ స్వాతంత్ర్య సమరంలో ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయమని, ఇదే స్ఫూర్తితో ఆ మహనీయుని ప్రాణ త్యాగంతో ఏర్పడిన రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని జేసీ కార్తీక్ పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు మన జిల్లా వాసి కావడం మనందరి గర్వకారణమన్న జేసీ, గొప్ప చరిత్ర గల ఈ జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ పొట్టి శ్రీరాములు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా మొదలైన ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారన్న జేసీ, పొట్టి శ్రీరాములు వంటి వారు 11 మంది అనుచరులు ఉంటే కేవలం ఒకే ఒక్క సంవత్సరంలో బ్రిటిష్ రాజ్యం నుంచి భారతావనికి స్వాతంత్రం తీసుకునే వాడిని అన్న మహాత్మా గాంధీ వ్యాఖ్యలు పొట్టి శ్రీరాములు పోరాటపటిమ, దేశభక్తికి నిదర్శనంగా జేసి కార్తీక్ పేర్కొన్నారు. అలాగే పొట్టి శ్రీరాములు గారికి నెల్లూరు జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉందని, సమాజంలో దళితుల ఉద్ధరణ కోసం సహపంక్తి భోజనాలు, ఆలయాల ప్రవేశం వంటి అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. ఆ మహనీయుని త్యాగాలను యావత్ జాతి ఎప్పటికీ చిరస్థాయిగా గుర్తుంచుకుంటుందని జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం పుణ్యభూమి నాదేశం నమో నమామి... ధన్యభూమి నాదేశం సదాస్మరామి అన్న స్వాతంత్ర్య సమరయోధుల ఘనకీర్తిని ఎలుగెత్తి చాటేలా సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు విద్యార్థులతో కలిసి ఆలపించిన దేశభక్తి గీతానికి అందరూ హర్షధ్వానాలతో తమ దేశం పట్ల తమకున్న గౌరవం, ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఉదయభాస్కరరావు, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, సమాచార శాఖ సహాయ ఇంజనీరు ఎ. కిషోర్, ఆత్మకూరు డిప్యూటీ డిఇఓ ఎంవి జానకిరామ్, ఎంఈఓ మురళీధర్, బిసి సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కచెల్లెమ్మల ఆకాంక్షను నెరవేర్చిన జూపల్లి

**వింజమూరు, డిసెంబర్ 15, ప్రభాత వార్త:** వింజమూరు పంచాయతీపరిధిలోని గిరిజన కాలనీ లో ఆదివారం శ్రీకోదండరామస్వామి ఆలయానికి సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ ఆధ్వర్యంలో అర్చకులు మహేష్ స్వామి సాస్త్రోక్తంగా శంఖుస్థాపన గావించారు. ఆదివారం ఉదయాన్నే గ్రామస్తులందరూ పూజాసామగ్రితో ఆలయ నిర్మాణ స్థలానికి చేరుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు పాల్గొన్నారు. ఎన్నో రోజులుగా కలగా నిలిచిపోయిన ఆలయ నిర్మాణాన్ని 2024సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా ప్రాంతాల్లో ప్రస్తుత ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో ప్రచార సమయంలో కాలనీవాసుల అభ్యర్థన మేరకు ఎన్నికల అనంతరం ఆలయ నిర్మాణానికి పూర్తిసహాయ సహకారాలు అందిస్తానని నాడు చెప్పిన మాట నేడు ఆచరణలో పెట్టి ఆలయ నిర్మాణానికికావాల్సిన అన్ని రకాల సామాగ్రిని సమకూర్చడంతో కాలనీవాసులు ఆనందోత్సాహాల మధ్యఆలయ నిర్మాణా శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు యాకశిరి భవాని, రామారావు, శ్రీనివాసులు , విశ్వనాథం, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్పల పడి పూజ

**కోవూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో హరిహరపుత్ర సేవా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్పస్వామి పడి పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మెట్లకు కర్పూరం వెలిగించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అయ్యప్పల భజన కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. చుట్టుపక్కల ప్రాం తాల నుంచి భారీ సంఖ్యలో అయ్యప్పలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రతి ఎన్నికల్లో ఇదే సత్తా చాటుతాం

**వింజమూరు, డిసెంబర్ 15, ప్రభాత వార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో శనివారం జరిగిన సాగునీటి సంఘ ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలోని కూటమి నేతలు ఏకగ్రీవంగా విజయం సాధించారని భవిష్యత్తులో కూడా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మార్గదర్శకాల మేరకు అన్ని ఎన్నికల్లో ఇదే తరహాలో విజయం సాధిస్తామని చల్లా ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల్లో వింజమూరుతోపాటు ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూటమి శ్రేణులు ఏకగ్రీవంగా ఘనవిజయం సాధించామన్నారు. భవిష్యత్ కాలంలో కూడా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మార్గదర్శకాలమేరకు ఇదే తరహాల్లో విజయం సాధిస్తామని వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, నాయకులు తెలదాల శ్రీనివాసులు, డబ్బుగొట్టు హరిబాబు, బద్దిక సుబ్బన్న, డబ్బుగొట్టు మణిరత్నం, కుంకు కొండపనాయుడు, మందాది గంగిరెడ్డి, ఉప్పుటూరు రత్నం తదితరులు పాల్గొన్నారు.



## "వైఈఎస్" రాష్ట్ర అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు యాదవ్ ఏకగ్రీవ ఎంపిక

**నెల్లూరు,డిసెంబరు15 ప్రభాతవార్త-విద్య :** రాష్ట్ర యాదవ ఎంప్లాయిస్ సొసైటీ (వైఈఎస్) రాష్ట్ర అధ్యక్షునికగా దామెన బోయిన వెంకటేశ్వర్లు యాదవ్ ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. రాష్ట్ర యాదవ ఎంప్లాయిస్, ఉద్యోగ ఉపాధ్యా యుల సామావేశాన్ని ఆదివారం గుంటూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి యాదవ్,ఏపీ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర చైర్మన్ కేవీ కృష్ణయ్య యాదవ్,అసెంబ్లీ చీఫ్ మార్షల్ గణేష్‌బాబు యాదవ్,మంత్రి నారాలోకేష్ చీఫ్‌సెక్యూరిటీ అధికారి రామాంజనేయులు రెడ్డి యాదవ్‌లు పాల్గొని మాట్లాడారు. యాదవ ఉద్యోగులు సమన్వయంలో ముందుకు సాగాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఉన్న యాదవ ఉద్యోగులను సంఘటితం చేయటంలో , వారి సమస్యల పరిష్కారంలో వైఈఎస్ విజయం సాధించిందన్నారు. భవిష్యత్‌లో కూడా వైఈఎస్ ఇదే స్ఫూర్తితో పోదాడుతు ముందుకు సాగాలని కోరారు. అలాగే రాష్ట్ర రాజధానిలో ఆదవ విద్యార్థులకు విద్యా,ఉద్యోగార్జనకు యాదవ వసతి గృహాన్ని ఏర్పాటుచేసేందుకు కృషిచేయ్యాలని కోరారు. అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎంపికచేవారు. వైఈఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా కేవీ కృష్ణయ్య యాదవ్, రాష్ట్ర అధ్యక్షులుగా వంఎకటేశ్వర్లు యాదవ్‌లను ఏకగ్రీవంగా రెండవ సారి కూడా ఎంపిక చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా గుంటూరుకు చెందిన తుపాకుల మెహన్‌రావు యాదవ్, ఆర్థిక కార్యదర్శిగా సత్యసాయి జిల్లాకు చెందిన పాలెల రామాంజనేయులు యాదవ్, నిర్వహణ కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన కావేటి రమేష్‌యాదవ్, ఎంపికైయ్యారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆగిఉన్న లారీని ఢీకొన్న మరోలారీ డ్రైవర్‌కి గాయాలు

**కావలిరూరల్, డిసెంబర్15 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం రుద్రకోట సమీపానగల జాతీయరహదారిపై ఆగి ఉన్న లారీని వెనుకవైపునుండి మరోలారీ అతివేగంగా ఢీకొట్టిన సంఘటన ఆదివారం ఉదయం జరిగింది. స్థానికుల వివరాల మేరకు రోడ్డుమార్జిన్‌లో జామాయిల్‌కర్రల లోడుతో లారీ ఆగివుండగా ఒంగోలువైపునుండి చెన్నైవైపుకు వెళుతున్న గ్రానైట్‌లోడులారీ అతివేగంగా ఢీకొనడం జరిగింది. జామాయి ల్‌కర్రల లోడుతో ఉన్నలారీ రోడ్డుమార్జిన్‌లో బోల్తాపడింది. ఢీకొట్టిన గ్రానైట్‌లారీ ముందుభాగం నుజ్జునుజ్జు అయి లారీలో ఉన్న లారీడ్రైవర్ జైబాల్‌కు తీవ్రగాయాలు అవ్వడంతో కావలి ఏరియా వైద్యశాలకు చికిత్స నిమిత్త తరలించడం జరిగింది. రూరల్ పోలీసులు కేసును దర్యాప్తుచేస్తున్నారు.




## ఆంజనేయ స్వామి దేవస్థానానికి గొడుగులు సమర్పణ

**కోవూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మార్గశిర ఆదివారం ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి నగర్‌కు చెందిన గడ్డం వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు సుమారు 20 వేలు విలువ చేసే స్వామివారి ఉత్సవాలకు వాడే గొడుగులను నాగరాజు స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.



## రౌడీ షీటర్లకు సూచనలిస్తున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ఇకనైనా మారండి

**కోవూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** సమాజంలో రౌడీ షీటర్లుగా , అనుమానితులుగా ఇతరత్రా కేసుల్లో ముద్ర పడిన వ్యక్తులు ఇకనైనా మారి సమాజంలో బుద్ధిగా బతికేలా దృష్టి పెట్టాలని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, తెలిపారు. కోవూరు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీ షీటర్లుగా ముద్ర పడిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలిసో తెలియకో ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని, ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో బుద్ధిగా బతికేలా చూడాలన్నారు. ఈ విధంగా ముద్రపడి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులో ఉన్న వారిపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. గొడవలు, దౌర్జన్యాలు ఇతర నేర కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాత జీవితానికి స్వస్తి చెప్పి కొత్త జీవితానికి ప్రతి ఒక్కరూ మంచి నడవడికతో ముందుకు సాగాలన్నారు.



## నీటి సంఘ చైర్మన్ ఎంపికలో రగడ

**విడవలూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** విడవలూరు మండలంలో చౌక చర్ల చెరువు ఆయకట్టు కింద ఐదు గ్రామాలు రెవెన్యూ పరిధిలో ఉండగా జరిగిన నీటి సంఘాల చైర్మన్‌ల ఎంపిక టిడిపిలో వర్గ పోరు మొదలైంది. చెరువు పరిధిలో స్థానికంగా ఉన్న నాయకులకు కేటాయించవలసిన చైర్మన్ పదవులను ఇంచార్జ్ నాయకులు పెత్తనంతో ఇతర గ్రామాలకు చెందిన వ్యక్తులకు చైర్మన్ పదవులు అప్పగించి వైస్ చైర్మన్ గా స్థానిక నాయకులకు కేటాయించడంలో ఎమ్మెల్యే హోదాలో ఉన్న వ్యక్తులను జడ్పిటిసి బాధ్యతలు తీసుకోమన్నట్లుగా ఉంది. ఈ నీటి సంఘం ఏకగ్రహం నియమించడం ప్రజలో చర్చనీయాంశంగా మారింది. మాజీ సర్పంచ్ వివరణ నీటి సంఘాల చైర్మన్ ఎంపికపై మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో రాజకీయంగా 20 సంవత్సరాల నుండి ప్రజలకు అండగా ఉంటూ సర్పంచిగా 15 ఏళ్ల ప్రజల మనోభావాలు తెలుసుకుని ప్రజా సేవలను అందిస్తున్న నాయకులను పక్కనపెట్టి ఒక గ్రామానికి చెందిన వారిని చైర్మన్‌గా నియమించడం సరికాదని వివరించారు.



## పేదపిల్లలకు అన్నదానం చేసిన ఉపాధ్యాయులు

**కావలిరూరల్, డిసెంబర్15 ప్రభాతవార్త :** ఉదయగిరి నివాసులు వృత్తిరీత్యా కావలిపట్టణంలో నివాసముంటున్న ఉపాధ్యాయులు రమేష్, దుర్గాభవానీ దంపతులు ఆదివారం వారి రెండవకుమారుడు జయకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కావలిపట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంనందు ఆ సంస్థలో చదువుకుంటున్న పేదవిద్యార్థులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు రమేష్, దుర్గ దంపతులు మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థద్వారా చదువుకుంటున్న పేదవిద్యార్థులకు మా చిన్నకుమారుడు జయకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన చేయడం సంతోషంగా ఉందని తెలియచేశారు. చిన్నప్పటినుంచే పిల్లల్లో సామాజిక బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియచేశారు. పేదపిల్లలతో కలిసి తాముకూడా భోజనం చేయడం సంతోషంగా ఉందని తెలియచేశారు. సంస్థద్వారా చదువుకుంటున్న విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలియచేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. పుట్టినరోజు జరుపుకుంటున్న పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.



## య్యనమదలలో దాహం.... దాహం.... పట్టించుకోని పంచాయితీ కార్యదర్శి

**చేజర్ల డిసెంబర్ 16 ప్రభాతవార** చేజర్ల మండలం యనమదల గ్రామస్తులు గత శుక్రవారం నుండి దాహంతో అలమటిస్తున్నారు. త్రాగునీటికి అష్టకష్టాలు పడుతున్నారు. త్రాగునీటికి సంబందించిన మోటర్ మరమ్మత్తులకు గురి కావడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మోటారుకు మరమ్మత్తులు జరిపి త్రాగురు నీరు అందించాల్సిన పంచాయితీ కార్యదర్శి తనకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాగునీటి సమస్యలపై పలు మార్లు పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్ళినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న చేతి పంపులు కూడా పని చేయకపోవడంతో కనీస అవసరాలకు కూడా నీరు లేక గ్రామంలోని ప్రజలు అల్లాడిపోతున్నారు. గ్రామంలో చింతాలమ్మ అమ్మవారి గుడి సమీపంలో ఉన్న వాటర్ ట్యాంకు నుండి సైకిళ్లలలో ఆటోలలో కనీస అవసరాలకు త్రాగునీరు గ్రామస్తులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లా ఉన్నతాధికారులైనా స్పందించి త్రాగునీటి కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.ఈ విషయంపై ఆదివారం ఎంపిడిఒ విజయ లలితాను వివరణ కోరగా పంచాయితీ కార్యదర్శితో మాట్లాడతానని ముక్తసరిగా సమాధానమిచ్చారు.



## అయరజీవి త్యాగ ఫలం అందరికి ఆదర్శం కావాలి

**కలువాయి డిసెంబర్ 16 ప్రభాతవార్త :** ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి ఆత్మ బలిదానం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలం అందరికి ఆదర్శం కావాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు, కలువాయికి చెందిన పలువురు యువకులు కొనియాడారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీ రాములు వర్దంతిని పురస్కరించుకొని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన అనంతరం 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ప్రత్యే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా యువకులు తెలియజేశారు. 2008 జూన్ 4 న జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు పెట్టడం జరిగిందని అన్నారు. సత్యం అహింస ,హరిజనోదరణ ఆశయ సాదనతో జీవించిన పొట్టిశ్రీరాములు ఆశయాలను అందరు గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అమరజీవి బిజెపి నేతలు

**కావలి, డిసెంబర్15 ప్రభాతవార్త :** తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా అమరజీవి పొట్టిశ్రీరాములు నిలిచిపోయారని బిజెపి నేతలు కొనియాడారు. బిజెపి కావలిపట్టణశాఖ ఆధ్వర్యంలో కావలి ట్రంకురోడ్డులోని అమరజీవి విగ్రహంవద్ద ఆదివారం ఆత్మార్పణదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమరజీవి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. భాషాప్రయుక్తరాష్ట్రాల పితామహుడు, ఆంధ్రరాష్ట్రంకోసం ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అశువులుబాసిన మహనీయుడు అమరజీవి పొట్టిశ్రీరాములు అన్నారు. ఆయన వర్ధంతిని ఆత్మార్పణదినంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. తెలుగువారి ప్రతిష్ఠ కోసం ప్రాణత్యాగంచేసి అమరుడయ్యారన్నారు. ఆ త్యాగమూర్తి జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సహకోశాధికారి కందుకూరి వెంకటసత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, అసెంబ్లీ కన్వీనర్ సీవీసీ సత్యం, బిజెపి సీనియర్‌నేత, జీయస్‌టీ సభ్యుడు అమరా వెంకటసుబ్బారావు, బిజెపి నేతలు మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, కోడూరు మురళీకృష్ణ, వంది వెంకటసాయిమేఘనాద్, ముంగమూరు వెంకటరెడ్డి, వాయిగండ్ల సుధీర్, విన్నమూరి సుబ్రహ్మణ్యం, పాదర్తి సుబ్బారావు, మట్టా మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలవలయంలో బండివారిపాలెం పాఠశాల

**వలేటివారిపాలెం డిశంబరు 15, ప్రభాతవార్త :** మండలంలోని బండివారిపాలెం ప్రాథమిక పాఠశాలపలు సమస్యలతో సతమతమవుతుంది.1 నుంచి 5 తరగతులు గల ఈ పాఠశాలలో సుమారు 22మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. రక్షితమంచినీటి సౌకర్యం లేదు.ప్రహరి గోడ లేదు .పాఠశాల ఆవరణ పిచ్చిచెట్లు మొలుస్తున్నాయి.ఐటీసీ వారు మరుగు దొడ్లు నిర్మించారు.నీటి సౌకర్యం లేకపోవడంతో ఇవి నిరుపయోగంగా ఉన్నాయి.ప్రహరిగోడ లేకపోవడంతో పాఠశాల ఆకతాయిలకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది.నాడు-నేడు పథకం కింద దాదాపు అన్ని పాఠశాలలకు లక్షలాది రూపాయలు వెచ్చించారు.కనీసం ఈపాఠశాలకు కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడం పలు విమర్శలకు తావిస్తొంది.ఫైగా ఈ పాఠశాలలోని చిన్నారులంతా సుమారు 2కి.మీ దూరంలోని వడ్డెపాలెం నుంచి రావల్సి ఉంది. దీంతో వీరంతా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండలకేంద్రానికి విసిరేసినట్లు ఉండడంతో పర్యవేక్షణ లోపిస్తుంది.



## మదర్ థెరిసా ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు ఆహారం పంపిణీ




**ఉదయగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఉదయగిరిలోని స్టేట్‌పేట్‌లో మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయగిరి చారిటబుల్ ట్రస్టు వారు నిరుపేదలకు భోజనం దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి అల్బజ్ భాషా మాట్లాడుతూ స్టేట్ పేట్‌లో మతర్ థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక మంది నిరుపేదలు ఉన్నారని తమ దృష్టికి వచ్చిందని విషయం తెలుసుకున్న వెంటనే వారికి ఒక రోజు భోజనంతో పాటు చలికాలంలో అవసరమైన దుప్పట్లు అందజేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చామన్నారు. ఉదయగిరి చారిటబుల్ ట్రస్టు గత నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తుందని, భవిష్యత్తులో కూడా మరెన్ని కార్యక్రమాలు చేపటానికి ట్రస్టు సిద్దంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్‌థెరిస్సా ఫౌండేషన్ అధ్యక్షులు జయసుధ, ఉదయగిరి ఫౌండేషన్ సభ్యులు షేక్ యూనస్, షేక్ ఆబిద్, వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బ్లెస్డ్‌హోమ్ పిల్లలకు నూతన వస్త్రాలు పంపిణి

**కావలిరూరల్, డిసెంబర్15 ప్రభాతవార్త :** కావలిపట్టణ కచ్చేరి మిట్టలోని మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో బెస్డ్ హోమ్ పిల్లలకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా దుబాయ్‌లో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్త కండె వెంకటేశ్వర్లు సహకారంతో వారి సతీమణి కండె లావణ్య మామ వెంకటేశ్వర్లు, కుమారుడు కండె పునీత్‌లు ఆదివారం నూతన వస్త్రాలను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకులు యంవియన్ ప్రసాదరావు మాట్లాడారు. మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వహణలో ఉన్న పిల్లలు చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలని తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని తెలియచేశారు. రాయపాటి దిలీప్ బ్లెస్డ్ హోమ్ స్థాపించి మంచి ఆహారంతోపాటు, మంచి విద్యనందించి మీ అందరి జీవితాలలో వెలుగునింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయపాటి దిలీప్ మాట్లాడారు. ఎక్కడో విదేశాలలో ఉండికూడా మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థపట్ల ఆదరణ చూపిస్తున్న కండె వెంకటేశ్వర్లు మరియు వారి కుటుంబసభ్యులు క్రిస్మస్ సందర్భంగా పిల్లలకు నూతన వస్త్రాలు మరియు పండ్లు పంపిణి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేశారు. హోమ్‌లో పిల్లలు బాగా చదువుకోవాలని తనవంతు సహాయం ఎప్పుడూ అందిస్తానని మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థకు ఎల్లవేళలా అండగా ఉంటానని సందేశం పంపించడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వై.దాసు, సంస్థ కోఆర్డినేటర్ డేనియల్ బాబ్జి, కంగన్‌వాటర్ డిస్ట్రిబ్యూటర్ అంకపనాయుడు, రావులకొల్లు శివ, శ్రీనివాసులు, అడ్వకేట్ శివకృష్ణ, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.



### భాషాప్రయుక్త రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములు - ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** పట్టణంలోని వెంకటనారాయణ బజార్లో ఆదివారం శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆవతరణ కొరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి కోట్ల మంది తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములుఅని అన్నారు. మద్రాస్ ప్రెసిడెంట్ రాష్ట్రంలో తెలుగువారు పడుతున్న ఇబ్బందులు చూసి తెలుగు వారి ఐక్యత కోసం పోరాడి, ప్రత్యేక రాష్ట్రం కావాలని, తెలుగువారి అస్తిత్వాన్ని ఎలిగెత్తి చాటి, ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ సంస్కరణ దినంగా ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కందుకూరు నియోజకవర్గం ప్రజలు తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, ఆర్యవైశ్య నాయకులు తాతా లక్ష్మీ నారాయణ, మురారి శెట్టి సుధీర్ కుమార్, గుర్రం అల్లూరయ్య, మురారిశెట్టి సుబ్బారావు, కొత్త వెంకటేశ్వర్లు, కోట వెంకట నరసింహం, కాకుమాని ప్రవీణ్, చీదేళ్ళ పిచ్చయ్య, కొత్తూరి శ్రీనివాసులు, అమర మాల్యాద్రి, ఇన్నమూరి శ్రీనివాసులు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీను, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, ముచ్చు వేణు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## దూండి రాకేష్‌తో కలిసి అమరజీవికి నివాళులర్పించిన కందుకూరు ఆర్యవైశ్యులు

**కందుకూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రభుత్వం నిర్వహించిన ఆత్మర్పణ దినం కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ దవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లతో కలిసి ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, జరుగుమల్లి మండలంఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట కిషోర్, వాసవి క్లబ్ నాయకులు నూకల సుబ్బారావు, న్యాయవాది మానేపల్లి బుచ్చయ్య గుప్తా, వేముల సుధాకర్ తదితరులు అమరజీవికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లపోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బామ్మర్ది పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ అందరూ కలిసి అమరజీవికి ఘన నివాళులర్పించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏర్పాటు చేస్తాననటం, అమరజీవి పుట్టిన గ్రామాన్ని స్మృతి వనం ఏర్పాటు చేస్తాననడం అమరజీవికి ఘన నివాళులర్పించినట్లేనని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**ఉదయగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 1,2,3వ తేదీల్లో నెల్లూరు జిల్లాలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలు తర్వాత నెల్లూరు జిల్లాలో సీపీఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలు జిల్లాలో జరగడం సీపీఎం సభ్యులు గర్వంగా భావిస్తున్నారని జిల్లాలో ప్రతి మండలం గ్రామం నుండి సీపీఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాసభ విజయవంతంకు పని చేస్తున్నారన్నారు. ఈ మహాసభలు నెల్లూరు జిల్లా అభివృద్ధికి ఉపయోగించుకొనుటకు సీపీఎం పార్టీ భావిస్తుందన్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారాంపురం ఉదయగిరి వరికుంటపాడు దుత్తలూరు జలదంకి కొండాపురం తదితర మండలాలు అభివృద్ధికి నోచుకోక అనేక ఇబ్బందులతో వెనుకబడి ఉన్నాయన్నారు. సత్వరమే వెలిగొండ ప్రాజెక్టు నిధులు కేటాయించి తాగు, సాగునీరు అందించాలన్నారు. తదితర సమస్యలను ప్రస్తావించారు. ఈ డిమాండ్లతో సీపీఎం పార్టీ జిల్లా వ్యాప్తంగా ప్రజల ముందుకు ఆందోళనలతో ముందుకు సాగుతున్నామని సీపీఎం పార్టీ కార్మిక కర్షకుల పార్టీ అని ప్రతి ఒక్కరు ఆదరించి 3న జిల్లాలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, ఎంపీటీసీ కాకు విజయ, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, సీనియర్ నాయకులు ఫర్దిన్ భాష, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల నందు పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి వేడుకలు

**ఉదయగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల- ఉదయగిరి నందు ఆదివారం పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి అధ్యక్షత వహించి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి అమరజీవియైన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు వర్ధంతి నేడు ఆయనను స్మరించుకుంటూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు శ్రీరాములు, మహాత్మాగాంధీ భోదించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు, సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చారిత్రాత్మకమైనది. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థత లు మూర్తిభవించిన స్వరూపమ శ్రీరాములు. ఆంధ్ర రాష్ట్ర సాధన నిర్మాణానికి కృషి చేసిన ఈ దార్శనిక నాయకుని స్మృతిని గౌరవించాలని, విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జి.రమేష్, డాక్టర్ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ రఘునాథరెడ్డి, డాక్టర్ కిషన్ తేజ, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కారు, మోటార్ సైకిల్ ఢీ






**– ఇరువురికి తీవ్రగాయాలు.. ఒకరి పరిస్థితి విషమం**

**కోవూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం కాలువ సమీపంలో శనివారం రాత్రి బుచ్చి నుంచి కోవూరు వైపు వస్తున్న మోటార్ సైకిల్‌ను నెల్లూరు నుంచి బుచ్చి వైపు పోతున్న కారు వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న నట్రంబాక మల్లికార్జున, పాకం ఏడుకొండలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ మేరకు తీవ్రంగా గాయపడిన వారిని సింహపురి ఆస్పత్రికి తరలించారు. కారు యాజమాని తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రి వరకు తీసుకువచ్చి ఇప్పుడే వస్తానని అక్కడి నుంచి ఉడాయించారు. ఈ నేపథ్యంలో తీవ్రంగా గాయపడిన వీరిరువురు నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో వెళ్లారు. వీరిలో మల్లికార్జున పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ముగిసిన అయ్యప్పల అన్నదాన కార్యక్రమం



**కోవూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో గత 43 రోజులుగా హరిహరపుత్ర సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వాహకులు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్పల అన్నదాన కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ 43 రోజుల పాటు మల్లికార్జున రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని దాతల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించారు. ఆదివారం దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరందరికి అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు.

## అమరజీవికి ఘన నివాళులు



**కోవూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర సమపార్జన కోసం ప్రాణాలను సైతం త్యజించిన పొట్టి శ్రీరాములును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ పాఠకులు సత్యనారాయణ అమరజీవి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, పాఠకులు ఉన్నారు.

## హిందూ ధర్మమే సర్వశ్రేష్ఠ జీవన విధానం



**కోవూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీ గుర్రం రామయ్య కళ్యాణ మండపంలోఆదివారం సమరతాసేవా సంస్థ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పేరిశెట్ల రమణయ్య మాట్లాడుతూ హిందువుల అంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ప్రస్తుతం ఉందన్నారు. హిందువులను మత మార్పిడి చేసేందుకు ఒకవైపు రెండు మైనార్టీ వర్గాలు చొరవ చూపుతున్నాయని, అటువంటి వాటిని పూర్తిగా వ్యతిరేకించాలన్నారు. ప్రతి ఒక్కరూ హిందు మతాన్ని గురించి పూర్తిగా అవగాహన చేసుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారుప్రపంచంలోనే అత్యంత పురాతనమైనది హిందూ జాతి అని పాశ్చాత్య జాతులు నాగరికత అంటే ఏమిటో తెలియక అడవుల్లో బతుకుతున్నప్పుడే ఆర్నాల్డ్ టాయ్‌ఎన్‌బీ వంటి పాశ్చాత్య చరిత్ర కారులే హిందూ ధర్మం గురించి గొప్పగా రాశారనిఅన్నారు.సత్యం ఒక్కటే అని , మహా పురుషులు అనేక విధాలుగా బోధిస్తారని చెప్పింది హిందూ ధర్మం ఒక్కటే అన్నారు. మిగిలిన మతాలు తమ మతం ఒక్కటే శ్రేష్టమైనదని, మిగిలినవన్నీ నిరర్ధకమైనవని చెబుతూ ఆత్మస్తుతి పరనిందకు పాలనపడుతున్నారన్నారు. ప్రపంచంలోని మతాలన్నీ ఏదో ఒక ప్రవక్త ద్వారా ప్రారంభమై ఆ ప్రవక్త బోధనలే వారికి ప్రామాణికం తప్ప ఇతర ఆలోచనలను దరిచేరనీరన్నారు..మిగిలిన మతాలు తమ మతం ఒక్కటే శ్రేష్టమైనదని, మిగిలినవన్నీ నిరర్ధకమైనవని చెబుతూ ఆత్మస్తుతి పరనిందకు పాలనపడుతున్నారన్నారు. ప్రపంచంలోని మతాలన్నీ ఏదో ఒక ప్రవక్త ద్వారా ప్రారంభమై ఆ ప్రవక్త బోధనలే వారికి ప్రామాణికం తప్ప ఇతర ఆలోచనలను దరిచేరనీరన్నారు.హిందువులకు ఒకే దేవుడు గానీ, ఒకే ప్రవక్త గానీ, ఒకే గ్రంథం గానీ లేవన్నారు. బహుముఖంగా వికసించి విస్తరించినదే హిందూ ధర్మమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ముక్కోటి దేవతలు, అసంఖ్యాకులైన ప్రవక్తలు , వేదాలు, పురాణాలు రామాయణ భారత భాగవతాది అనేక గ్రంథాల్లో ప్రపంచ విజ్ఞాన సర్వస్వం అంతా హిందూ ధర్మములో ఉందన్నారు. ప్రపంచంలో ఇతర జాతులన్నీ స్త్రీని పురుషుడు అనుభవించే ఒక భోగ వస్తువుగా భావిస్తారని, కానీ హిందూ జీవన విధానంలో పరస్త్రీని కూడా తల్లిగా చూసే సంస్కారాన్ని బాల్యం నుంచే అంతరికీ అలవాటు చేస్తారన్నారు. భగవంతుడిని నమ్ముకున్న వారు కాపాడుతారని చరిత్రలో ప్రహల్లాదుని, ద్రౌపది చరిత్రను ఉదాహరణంగా తీసుకోవచ్చున్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నెల్లూరు జిల్లా సహకార్యవహ్ బాల మురళి, జోన్ ధర్మప్రచారక్ వెంగళ్‌రెడ్డి, మారుతీ శర్మ, మహిళా విభాగ్ ప్రముఖ్ రాఘవరెడ్డి, జిల్లా ధర్మప్రచారక్ భాస్కర్, ఎస్ఎస్ఎఫ్ మూడు మండలాల కన్వీనర్ నెల్లూరు రమణారెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోమండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య జిల్లా నలుమూలల నుంచి అనేక మంది హిందు బంధువులు పాల్గొన్నారు. .
:

## వసతి గృహంలో ప్రత్యేక ప్రైవేట్ క్లాసులు



**కోవూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ప్రతి రోజూ సంక్షేమాధికారి నాగరాజు విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకుని వారిలో దాగి ఎఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేలా చొరవ తీసుకుంటున్నారు. ఇందుకోసం తల్లిదండ్రుల సహకారంతో ప్రతి విద్యార్థికి స్టడీ అవర్‌కు సంబంధించి ప్రత్యేక కుర్చీలు కూడా ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు ఈ ప్రైవేట్ క్లాసులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వసతి గృహంలో మొత్తం 57 మంది విద్యార్థులు ఉన్నారని, అందులో 13 మంది రానున్న 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. ఈ మూడు నెలల పాటు వీరిపై ప్రత్యేక దృష్టి సారించి నూరుశాతం ఫలితాలే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు.

## ఛలో గుంటూరు మాలల మహాగర్జనకు తరలివెళ్లిన నేతలు



**కావలి, డిసెంబర్15 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ "హలో మాల చలో గుంటూరు" మాలల మహాగర్జనకు కావలి నుంచి మాలల ఉద్యోగసంఘాలనేతలు, మాలమహానాడు జేఏసీ నేతలు కావలి అంబేద్కర్ పార్క్‌నుంచి బస్సుల్లో ఆదివారం గుంటూరుకు వెళ్లారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నినిదాలుచేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు పట్టణ అధ్యక్షులు ఎల్లంటి వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి మేడికొండ సుకుమార్, కావలి డివిజన్ అధ్యక్షుడు పి.జయప్రకాష్, జనరల్ కార్యదర్శి ఎం.ఆనందరావు, మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ కావలి డివిజన్ నేతలు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపేరుతో ఎస్సీలను విడదీయడం మంచిపద్ధతి కాదన్నారు. ఏబీసీడీ వర్గీకరణ చేయడం సమంజసం కాదన్నారు. ఎస్సీలందరూ కలిసిఉంటేనే ఏదైనా సాధించవచ్చునన్నారు. కావలి నియోజకవర్గంనుంచి అత్యధికసంఖ్యలో గుంటూరుకు తరలివెళ్లేందుకు తరలిరావడం శుభపరిణామమన్నారు.

## కావలిలో కరెంటుబిల్లులను దగ్ధంచేసిన సిపిఎం నేతలు




**కావలి, డిసెంబర్15 ప్రభాతవార్త :** ట్రూఆప్ సర్దుబాటు చార్జీలపేరుతో పెంచిన కరెంటుచార్జీలను వెంటనే రద్దుచేయాలని, స్మార్ట్‌మీటర్లు పెట్టే విధానాన్ని ఉపసంహరించుకోవాలని నిరసిస్తూ సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో కరెంటుబిల్లులు దగ్ధం చేశారు. కావలి పట్టణ ఉదయగిరిబ్రిడ్జి కూడలిలో సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసనలు వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిపిఎంపట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర పిలుపుమేరకు కరెంటుబిల్లుల దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వం ఎన్నికలవాగ్దానంలో అధికారంలోకివస్తే కరెంటుబిల్లులు పెంచబోమని హామీఇచ్చిందన్నారు. అధికారం చేపట్టినతర్వాత ట్రూప్ సర్దుబాటుచార్జీపేరుతో 18వేలకోట్లరూపాయలు పెంచి ప్రజలపై భారంమోపిందన్నారు. అంతేకాకుండా స్మార్ట్‌మీటర్లను బిగించి ప్రజలపై మరింతభారాన్ని మోపేందుకు ప్రభుత్వం సిద్ధపడుతుందన్నారు. గత ప్రభుత్వం కరెంటుచార్జీలు పెంచినపుడు తెలుగుదేశంపార్టీ వ్యతిరేకించిందన్నారు. అధికారంలోకి వచ్చినతర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రప్రభుత్వ విధానాలను అమలుచేస్తూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ ఆదానీకి లాభాలు చేకూరుస్తున్నారని దుయ్యబట్టారు. ఇది సరైన విధానం కాదన్నారు. ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి.తిరుపాలు, పట్టణకమిటీ సభ్యులు యర్రంశెట్టి కృష్ణమోహన్, జి.మధుసూధన్‌రావు, బి.కృష్ణయ్య, డివైయఫ్ఐ నాయకులు పి.శ్రీను, కె.చెన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్‌జీజీఓస్ అసోసియేషన్ భవనంలో ఘనంగా అమరజీవి వర్ధంతి



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఆదివారం అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి సందర్భంగా ఏపీ ఎన్‌జీజీఓస్ అసోసియేషన్ భవనంలో అమరజీవి పొట్టి శ్రీ రాములు త్యాగాలను స్మరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఆ మహనీయుని వర్ధంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఏపీ ఎన్‌జీ జీఓస్ అసోసియేషన్ భవనంలో జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేసి అమరజీవి పొట్టి శ్రీ రాములుకి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బండారుపల్లి వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు నందిమండలం ఆంజనేయవర్మ, జిల్లా కోశాధికారి వివిఎవి ప్రసాద్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్కాకుల పెంచలయ్య, ఉపాధ్యక్షులు కిరణ్, సతీష్ బాబు, నెల్లూరు నగర కార్యదర్శి మార్కండేయులు, నగర కోశాధికారి సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**పొదలకూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆత్మార్పణ దినోత్సవంగా ప్రకటించినందుకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పొదలకూరు పంచాయతీ బస్ స్టాండ్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి , డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, సర్వేపల్లి నియోజకవర్గ ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని, మన తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 57 రోజులుపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణ చేసుకున్నారని శ్రీపొట్టి శ్రీరాములు గురించి వివరించారు. వారి ఆత్మార్పణ చేయడం వల్లే మనకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాన్ని అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీంతో తెలుగు భాష దేశంలోని అన్నీ భాషల్లో నల్గవ ప్రధాన భాషగా వెలుగొందుతోంది అన్నారు. అందువల్ల ప్రతీ ఒక్క తెలుగు వారు శ్రీపొట్టి శ్రీరాముల వారికి ఎంతో ఋణ పడి వున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు రూరల్ జిల్లా అధ్యక్షులు అమర్తులూరి చెంచయ్య, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు రూరల్ జిల్లా వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకం, ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు రూరల్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు రాజా సురేంద్ర, పొదలకూరు టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుర్రం మీరా మధు, పిన్నెల ప్రభాకర్, డాక్టర్ బ్రహ్మయ్య, వాకాటి ప్రసాద్, ఆకులూరి విజయ, కొప్పరావురి మణిస్వామి, చిట్లూరి సుబ్రహ్మణ్యం స్వామి, తన్నీరు వీర ప్రకాశం, పెసల రాము, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, నున్న వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అనిల్, పొదలకూరు బిజెపి మండల అధ్యక్షులు అయోధ్య రామయ్య, కొంజేటి శ్రీనివాసులు, పొదలకూరు మండల యువజన విభాగం అధ్యక్షులు పైడా కామేష్‌లు పాల్గొన్నారు

## జువ్వలదిన్నెలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి

**బిట్రగుంట డిసెంబర్ 15 ప్రభాతవార్త:** బోగోలు మండలం గ్రామంలో ఆదివారం అమర జీవి స్మారక భవనంలో శ్రీ పొట్టి శ్రీ రాములు విగ్రహానికి ఆయన వర్ధంతిని పురస్కరించుకొని పలువురు పూలమాలలు వేసి ఘ నంగా నివాళులర్పించారు. తాసిల్దార్ సురేష్ కుమార్ తో పాటు పలువురు వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## ఉపరవాణా కార్యాలయంలో పొట్టిశ్రీరాములు వర్ధంతి వేడుకలు

**ఆత్మకూరు, డిసెంబర్15, ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఉపరవాణా కార్యాలయంలో ఎం.వి.ఐ ఎం.రాములు ఆధ్వర్యంలో ఆదివారం పొట్టిశ్రీరాములు 72 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకొరకు తన ప్రాణాలను అర్పించి అమరజీవి అయ్యారన్నారు. ఇంతటి మహానుభావుడిని ఎవరూ మరువరాదన్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**కందుకూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణం పామూరు రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పోరాడిన అమరజీవి పొట్టి శ్రీరాములు 42వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పార్టీ నేతలు మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలందరూ ఒకే ప్రాంతంలో ఒక రాష్ట్రంగా ఉండాలని నిస్వార్ధంగా తెలుగు రాష్ట్రం ఏర్పాటు కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప మహానుభావుడు శ్రీపొట్టి శ్రీరాములు అని అన్నారు. అమరజీవి ఆశయాలు ముందుకు తీసుకువెళ్లి సమాజ అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్, వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రావులకొల్లు బ్రహ్మానందం, గణేశం, గంగిరెడ్డి, పాశం కొండయ్య, రేణమాల అయ్యన్న, వల్లూరి కోటేశ్వరరావు, షేక్ రహీం, కూరపాటి వెంకటరామిరెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ద్రోణాదుల చైతన్య, షేక్ రిజ్వాన్, జంగిలి ఇశ్రాయేలు, కొచ్చర్ల మాల్యాద్రి, శ్రీరామ కుమారస్వామి, ఎస్‌కే సుల్తాన్, కే.సుబ్బారావు, వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ కలాంజి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ మఖ్వానని కలిసిన పొట్లూరు

**నెల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం :** విజయవాడలో సామాజిక సామరసతా వేదిక ఎస్సీ,ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో 14,15వ తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర సదస్సులో పాల్గొన్న నేషనల్ షెడ్యూల్ కులాల కమీషన్ చైర్మన్ కిషోర్ ముఖ్వానని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్లూరు శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిసి ముఖ్వానకి శాల్వా కప్పి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. ఈ సంరద్భంగా పొట్లూరు శ్రీనివాసులు రాష్ట్రం లోని మైదాన ప్రాంత గిరిజనులకు ప్రభుత్వాలు చేస్తున్న మోసాలని ఆయనకు వివరించారు. మైదాన ప్రాంత గిరిజనుల న్యాయమైన హక్కులను వారికి చెందేలా ప్రభుత్వాలకి తెలియపరచాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్ల తరబడి ప్రభుత్వాలు మారుతున్న మైదాన ప్రాంత గిరిజనులు ఇలాంటి అభివృద్ధి, సంక్షేమానికి నోచుకోలేదని ఆయన వివరించారు. మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందుతున్న మైదాన ప్రాంత గిరిజనుల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదన్నారు. మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభల్లో నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పిస్తేనే వాళ్ళ అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని దానిని దృష్టిలో ఉంచుకుని పై విషయాలన్ని ప్రభుత్వాలకు చేరవేసి మైదాన ప్రాంత గిరిజనుల అభ్యున్నతికి పాటుపడాలని ఆయన మఖ్వానని కోరాడు.



## కొండ బిట్రగుంటలో వైభవంగా శ్రీ ప్రసన్నుడి గరుడ సేవ



**బిట్రగుంట డిసెంబర్ 15 ప్రభాతవార్త::** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం మార్గశిర పౌర్ణమి సందర్భంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి గరుడసేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. కావలికి చెందిన బులియన్ మార్కెట్ అధ్యక్షుడు మొగలపల్లి రాజా మిత్రమండలి సహకారంతో మహోత్సవాన్ని అత్యంత కనుల పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

**కోవూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరజీవిగా నిలిచిన శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ తహసీల్దార్ నాసర్ తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆత్మార్పణ దినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య భారత దేశ సాధనకై గాంధీ మహాత్ముడు చూపిన అహింసా మార్గంలో పయనించిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీరాములు, వీఆర్ఏ అశోక్, సర్వేయర్లు ఉన్నారు.



## జనతా ఆధ్వర్యంలో దుప్పట్లు వితరణ



**నెల్లూరు, డిసెంబర్ 15, ప్రభాత వార్త-వైద్యం :** జనతా ఫౌండేషన్ చైర్మన్ దాసరి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు కే.శివకుమార్ తల్లి గారైన వేణమ్మ సంస్మరణ సందర్భంగా కల్లూరుపల్లి వద్ద గల సంచార జాతులకు చెందిన పేదలకు ఉచితంగా దుప్పట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన పూలే టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీనివాసులు మాట్లాడుతూ పిల్లలను పాఠశాలలకు పంపి చదివించుకోవాలని హితవు పలికారు. దాసరి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ సంచార జాతులకు చెందిన వారికి ప్రభుత్వం వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు పోలిశెట్టి నరేంద్ర జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. జనతా ఫౌండేషన్ నాయకులు పోలిశెట్టి నరేంద్ర, నరసింహా, మనోజ్, సందీప్,శ్రీకాంత్, మదన్, జనార్ధన్, మస్తాన్‌బాబు, నిరంజన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ను కలిసిన దర్గా ఇఒ,సిబ్బంది

**అనుమసముద్రంపేట, డిసెంబర్15, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయబేరసూల్ వారి దర్గా ఇఒ షేక్ మొహమ్మద్ హుస్సేన్ , సిబ్బంది ఆదివారం వక్ఫ్‌బోర్డు చైర్మెన్ హాజీ షేక్ అబ్దుల్‌అజీజ్‌ను ఆయ నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి బొకేలు అందజేశారు. రాష్ట్ర చైర్మెన్‌గా ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్గాకు సంబంధించి ఇఒ తో చైర్మెన్ పలు విషయాలు చర్చించారు. దర్గా అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని చైర్మెన్ తెలిపారు.ఈకార్యక్రమంలో దర్గా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి , అకౌంటెంట్ షేక్ ఖాజా హుస్సేన్, అధ్యక్షుడు సి.హెచ్.చిన్నయ్య, సిబ్బంది ఖాజాపీర్, అలీ హుస్సేన్ , సాబీర్,అ తిక్, ఇంతియాజ్, మస్తాన్, కలీం, జమీర్, జర్నలిస్టు మునీమ్, ఇంతియాజ్2 తదితరులు పాల్గొన్నారు.



## తెలుగువారి ఆత్మగౌరవంకోసం పోరాడిన మహావ్యక్తి పొట్టిశ్రీరాములు :ఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్15 ప్రభాతవార్త** తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన మ హానేత అమరజీవి పొట్టిశ్రీరాములులని, ఆయన ఆత్మత్యాగం, బలిదానం ఫలి తంగా ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట




కృష్ణారెడ్డి తెలిపారు. కావలిపట్టణ ట్రంకురోడ్డులోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం ఏర్పాటుచేసిన అమరజీవి ఆత్మార్పణదినం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంకోసం, తెలుగువారి ఆత్మగౌరవంకోసం, రాష్ట్ర ప్రగతికోసం 56రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అశువులు బాసిన వ్యక్తి అమరజీవి అని కొనియాడారు. ఆయన సేవలను, బలిదానాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన మరణించినరోజును ఆత్మార్పణదినంగా ప్రభుత్వం ప్రకటించిందని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. పొట్టిశ్రీరాములు కావలినియోజకవర్గంలోని జువ్వలదిన్నెతో అనుబంధం ఉందన్నారు. జువ్వలదిన్నెలో ఏర్పాటు చేసిన ఫిషింగ్‌హార్బర్‌కు పొట్టిశ్రీరాములు పేరును కావలి ట్రంకురోడ్డుకు మాగుంటపార్వతమ్మ పేరును పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ కార్యక్రమం, ఆర్యవైశ్యసంఘం నేతలు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలిమండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు తటవర్తిరమేష్, ఆర్యవైశ్యకార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, టిడిపి కావలిపట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శులు మాజీ ఏఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు ప్రముఖన్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, ఏరియావైద్యశాల డైరక్టర్ చవల రామకృష్ణ, బిజెపి రాష్ట్ర కమిటీ సహకోశాధికారి కందుకూరి వెంకటసత్యనారాయణ, బిజెపి కన్వీనర్ సివిసి సత్యం, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, కుదవసంఘం కావలి అధ్యక్షుడు కోటా రమేష్, విట్స్‌కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సునీల్, ఆర్యవైశ్యనేతలు తిరివీధి ప్రసాద్, గాదంశెట్టి వేణుగోపాల్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఆర్యవైశ్యసంఘం నేతలు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అమరజీవి ఆశయాలబాటలో పయనిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

## శ్రీరాజరాజేశ్వరీ అమ్మ వారి సన్నిధిలో పౌర్ణమి వేడుకలు



**సంగం డిసెంబర్ 16 ప్రభాతవార్త** సంగం తిరమన కొండపైన కొలువైవున్న శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరి దేవి జ్ఞాన పీఠంలో అమ్మవారి సన్నిధిలో పీఠాదిపతులు రాజరాజేశ్వరనాందస్వామి పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం నిర్వహించారు. పూర్ణాహుతి చేశారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. రాజరాజేశ్వరీ స్వామి భక్తులనుద్దేశించి మాట్లాడుతు ప్రతి పౌర్ణమికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయనున్నట్లు తెలిపారు. మార్గశిర మాసంలో అమ్మవారికి శ్రీచక్ర పూజ, లలితా సహస్రనామ పూజలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. అలాగే శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేయడం జరిందని తెలిపారు. భక్తులు ధ్యానం చేయాలని స్వామి సూచించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులను ఆశీర్వదించారు. భక్తులకు ప్రసాదాలు అందించారు.

## దివ్యాంగులకు కమ్యూనిటీహాల్ నిర్మిస్తాము : ఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్15 ప్రభాతవార్త** కావలిలో దివ్యాంగులకు కమ్యూనిటీహాల్ ఒకటి నిర్మించి ఇస్తానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరులో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో ఆదివారం ఎమ్మెల్యే దగుమాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దివ్యాంగుల సమస్యలను తనదృష్టికి తీసుకువచ్చానన్నారు. దివ్యాంగులందరికి ఇంటిస్థలం, పెన్షన్ అందేలా చూస్తానన్నారు. విడతలవారీగా కాలనీలోని ప్రతిరోడ్డును సిసిరోడ్డుగా మారుస్తామన్నారు. కరెంటు సరఫరాను మెరుగుపరుస్తామన్నారు. దివ్యాంగులందరికీ వారు నివసించే గ్రామాలలోనే ఇళ్లస్థలాలు ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల జాతీయనేత మండవ వెంకటరావును దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఒన్‌టౌన్ ఎస్‌ఐ సుమన్, టిడిపి నాయకులు శివ, దివ్యాంగుల నాయకులు మహబూబ్‌బాషా, మాలకొండయ్య, సుబ్రహ్మణ్యం, కోదూరు సోమయ్య, ఆదోని రమణయ్య, శెట్టిపల్లి రామయ్య, మాధవరావు, తల్లిబోయిన శ్రీనివాసులు, శంకర్‌రాజు, మరియవమ్మ, కొండూరు పోలమ్మ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి ఆశయాలబాటలో అందరూ పయనించాలి



కావలి, డిసెంబర్15 ప్రభాతవార్త అమరజీవి పొట్టిశ్రీరాములు ఆశయాల బాటలో అందరూ పయనించాలని కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ప్రముఖ సర్జన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. కావలి పియస్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ వైద్యశాలలో ఆదివారం అమరజీవి ఆత్మార్పణదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమరజీవి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అమరజీవి సేవలను, ఆంధ్రరాష్ట్రంకోసం ఆయన చేసిన ప్రాణత్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపినేత యస్‌కె.మస్తాన్, లోక్‌సత్తా నాయకుడు యం.మాలకొండారెడ్డి, ప్రజావైద్యశాల వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఒ మోహన్ రావు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పరిపాలన అధికారులు జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరు అద్భుతం జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు



**బుచ్చి డిసెంబర్ 16 ప్రభాతవార్త** రెండు రోజుల క్రితం జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో కూటమి అభ్యర్థుల హవా కొనసాగిందని జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ప్రశంసించారు. వవ్వేరు నీటి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు బత్తల హరికృష్ణాను, ఉపాధ్యాక్షులు మహేంద్రకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం నాగమాంబాపురం టిసి షేక్ అహ్మద్‌ను ఆయన కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ శాలువా కప్పి పూలమాలల వేసి ఘనంగా సన్మానించారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎవ్వరు చేయని విధంగా విపిఆర్ పౌండేషన్ ద్వారా కాలువలన్ని పూడిక తీయించడం, దానికి తోడు వరుణ దేవుడి కరుణ కూడా తోడు కావడంతో రైతులందరు నార్లు పోసుకున్నారని ఆయన ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ కలిగిన నాయకుడని గత ప్రభుత్వం కాలువ గురించి విస్మరిస్తే చంద్రబాబునాయుడు నీటి సంఘాలను తీసుకొని వచ్చి రైతులకు ఎంతో మేలు చేశారని ఆయన కొనియాడారు. ప్రస్తుతం గెలిచిన నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు, డైరక్టర్లు అందరు కాలువలన్నింటిపైన ప్రత్యేక ధ్రద్ధ చూపించాలని అన్నారు. విలియమ్స్ పేట గ్రామస్తులు సంధాని బాషా, ఇస్మాయిల్, అనిల్, వేణు, తదితరులు పాల్గోన్నారు.

## సంగంలో ఘనంగా అమరజీవి వర్ధంతి



**సంగం డిసెంబర్ 16 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో ఆర్యవైశ్య నేతలు ఘనంగా అమరజీవి వర్దంతి వేడుకలు నిర్వహించారు. తహసిల్దారు కార్యాలయం వద్ద ఉన్న అమరజీవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే హైస్కూల్‌లో కూడా అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యనేతలు మాట్లాడుతు అమరజీవి త్యాగం వల్లనే భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పాడ్డాయని అన్నారు. నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యనేతలు గునుపూడి గిరి, వేమా మల్లికార్జునరావు, గునుపూడి రాజా, చిన్ని బసవయ్య, దుగ్గి అనీల్, సోమిశెట్టి ప్రభాకర్, దుగ్గి వెంకటేశ్వర్లు, సునీల్, గునుపూడి సురేష్, దుగ్గిరామారావు, మెంటా చెంచులు, మెంటా శ్రీదర్, పాల్గోన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాను చైర్‌పర్సన్ మొర్ల సుప్రజా



**బుచ్చి డిసెంబర్ 16 ప్రభాతవార్త** నిత్యం ప్రజలకు అందుబాటులో వుండి వారి సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తానని బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ చైర్‌పర్సన్ మొర్ల సుప్రజా తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతు సోమవారం గ్రీవెన్స్‌లో ప్రజల వద్ద నుండి సమస్యల పట్ల ప్రజల వద్ద నుండి అర్జీ లు తీసుకొని వాటిని సంబందిత అధి కారుల దృష్టికి తీసుకొని వెళతానని చెప్పారు. నిత్యం 11 గంటల నుండి 2 గంటల వరకు మున్సిఫల్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే కౌన్సిలర్లు లతో కలిసి నగర పాలక పంచాయితీలో సమస్యలను తెలుసుకొని చర్చించి వారి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## "అపస్మా" ప్రతిభా పరీక్షల కరప్రతాల విడుదల



**నెల్లూరు, డిసెంబరు15 ప్రభాతవార్త-విద్య** అపస్మా పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థుల అభ్యునతి కోసం ప్రతి ఏటా నిర్వహించే ప్రతిభా పరీక్షలను ఈ విద్యాసంవత్సరానికి ఫిబ్రవరిలో నిర్వహించటం జరుగుతుందని అపస్మా సీనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని స్దానిక కృష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో నిర్వహించిన ప్రతిభా పరీక్షల కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఆయన అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్‌తో కలిసి ముఖ్యఅతిధులుగా పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 8 సంవత్సరాలుగా తాము ఈ పరీక్షలను నిర్విఘ్నంగా జరుపుతున్నామన్నారు. తొలుత పాఠశాల స్దాయి, తదరుపరి నియోజకవర్గస్దాయి, జిల్లా స్దాయిల్లో వివిధ దశల్లో ఈ పరీక్షలను నిర్వహించటం జరుగుతుందన్నారు. తమ విద్యార్దులకు పాఠపుస్తకాల ఆదారంగా ఈ పరీక్షలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇలా టెక్స్ బుక్స్ మెత్తం చదవటం వలన విద్యార్దులకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను రాయటం ఎంతోసులభ తరం అవుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు ఈ పరీక్షల నిర్వహణకు హైదరాబాద్‌కు చెందిన అభ్యాస అకాడమీ తమకు ప్రశ్నాపత్రాలను, కరపత్రాలను ఉచితంగా అదించటం సంతోషంగా ఉందన్నారు. వివిధ దశల్లో నిర్వహించే ఈ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్దులకు పురస్కారాలను సైతం అందించటం జరుగుతుందన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పరీక్షల నిర్వహణ చైర్మన్ రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి రామ్మెహన్‌రెడ్డి, జిల్లా కోశాధికారి కృష్ణారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ అంకిరెడ్డి, నగర అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి రమేష్, కోశాధికారి అభిషేక్‌రెడ్డి, పాల్గొన్నారు.

## శ్రీప్రసన్నాంజనేయస్వామి విగ్రహశంకుస్థాపన కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు





**ఉలవపాడు, డిసెంబర్15, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ అలగాయ పాలెం(కొత్తరెడ్డి పాలెం) గ్రామంలో ఆదివారం శ్రీ ప్రసన్నాంజనేయస్వామి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా గ్రామస్తులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, శాసనస భ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య విగ్రహ శంకుస్థాపన పూజా కార్యక్రమం జరిగింది. ఎంపీ వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం ప్రజల ఆత్మీయ అనుబంధానికి ప్రతీగా నిలుస్తుందని, నిత్యం నేను కొలిచే శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఉలవపాడు నుంచి అలగాయపాలెం వచ్చే రోడ్డు వద్ద రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి, ఉలవపాడు రైల్వే స్టేషన్‌లో సూపర్‌ఫాస్ట్ రైలునిలుపుదల చేసేందుకు కృషి చేస్తానని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కందుకూరు నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. నెల్లూరులో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగ యువత ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఆంజనేయస్వామి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా పరిపాలించారని, కానీ కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్రాన్ని పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే వృధ్యాప్య పెన్షన్ పెంపుదల శాశ్వత వికలాంగులకు రూ.15వేలు, మెగాడీఎస్సీ, అన్న క్యాంటీన్లు, దీపం పథకం లాంటి మరెన్నో పథకాలను ప్రజలకు అమలు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న పెద్దలు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన సమకూర్చటమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామస్తులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల టీడీపీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు కూటమి నేతలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** నెల్లూరు రాంజీ నగర్‌లోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి వైసిపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు వారు గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 56 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి రాష్ట్ర సాధనకోసం ప్రాణాలర్పించారని తెలిపారు. ఈ రోజు ఆయన చేసిన త్యాగాలు మూలంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఆయన మన జిల్లా వారు కావడం మనకెంతో గర్వ కారణమన్నారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు వేలూరు ఉమా మహేష్, ఊటుకూరు నాగార్జున, జయలక్ష్మి, వై సి పి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఖలీల్ అహ్మద్, వై సి పి నాయకులు పెర్నెటి కోటేశ్వరరెడ్డి, సురేంద్ర ధనుజా రెడ్డి, సగిలి జయరామి రెడ్డి, రావూఫ్, పెంచలయ్య, శశి, సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుది నియంత పాలన: కాకాణి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** చంద్రబాబు నియంత పాలనకు నిదర్శనంగా నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ జరిగిందని వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణుల దాడులు, దౌర్జన్యాలు, అధికారుల విచ్చలవిడితనం, పోలీసుల బెదిరింపులతో నీటి సంఘాలన్నీ తామే గెలుచుకున్నామంటూ నిసిగ్గుగా ప్రకటించుకున్నార న్నారు. తెలుగుదేశం పార్టీఆగడాలు ఎన్నికల ముందే శృతి మించడంతో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు బహిష్కరిస్తున్నామంటూ ప్రకటన. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు బహిష్కరించినా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నిలబడటానికి ఎవ్వరూ ముందుకు రాకపోయినా, సాగునీటి నిర్వహణకై ఆసక్తి ఉన్న రైతులు, ప్రాతినిధ్యం వహించడానికి ముందుకు రావడంతో, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇష్టారాజ్యంగా దాడులు నిర్వహించడం అన్యాయం. అన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం నిబంధనలను పాటించకుండా, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, ప్రశ్నించిన వారిపై.. దౌర్జన్యాలకు పాల్పడింది. ఎన్నికలు నిర్వహిచడం కూడా అధికారులకు టిడిపి ప్రభుత్వంలో చేతకాలేదు. భూములున్న రైతులకు ఓట్లు లేకుండా చేసి, ఓటరు లిస్టులను ఉద్దేశ్య పూర్వకంగా లోపభూయిష్ఠంగా తయారు చేశారు. గతంలో చంద్రబాబు పాలనలో నీరు చెట్టు పథకం పేరిట విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడినట్లుగానే, ఈసారి కూడా తామే సంపాదించుకోవాలి అన్నట్లుగా ఇతరులను ఎవర్నీ పోటీలలో పాల్గొనేందుకు పోలీసుల సహాయంతో, తెలుగుదేశం శ్రేణులు అనుమతించలేదు. తెలుగుదేశం పార్టీ వారు ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడు తున్నా, మా పార్టీ బహిష్కరించింది కాబట్టి మేము ఎక్కడ జోక్యం చేసుకోలేదు.. రైతులకు అన్యాయం జరిగినందున ప్రశ్నిస్తున్నాం. సాగు నీటిపారుదలకు విడుదలయ్యే నిధులు దోచుకోవాలనే ఉద్దేశ్యంతో టీడీపీ నేతలు కూటమి పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వకుండా.. బీజేపీ, జనసేన నేతలను కూడా పోటీ చెయ్యకుండా అడ్డుకున్నారు. ఎన్నికల అర్థాన్ని చంద్రబాబు మార్చేశాడు.. టీడీపీ నేతల దురాగతాలపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## వివాహ నిశ్చితార్ధ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**కందుకూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త** పట్టణంలో శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపం నందు కోట వెంకట సుబ్బారావు సత్యవాణి గుర్రం శ్రీనివాసులు వెంకట రమణమ్మల కుమార్తె, కుమారుడు నిశ్చితార్ధ వేడుక కార్యక్రమానికి ఆదివారం శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఆశీర్వదించి ఆశీస్సులు తెలిపారు.

## మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

- జిల్లా నలుమూలల నుంచి భారీగా వచ్చిన యువత..
- 800 మందికి స్పాట్ ఆఫర్ లెటర్లు అందించిన ఎమ్మెల్యే,
- షార్ట్‌లిస్ట్ అయిన 1700 మందికి త్వరలో ఆఫర్ లెటర్లు
- ఉద్యోగాలు కల్పించడంపై యువత హర్షం
- వేమిరెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలిపిన యువతీయువకులు
- త్వరలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగరహిత జిల్లాను తీర్చిదిద్దుతాం




**నెల్లూరురూరల్, డిసెంబర్15, ప్రభాతవార్త:** మెగా జాబ్ మేళాను ఘనంగా నిర్వహించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిగారు, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అన్నారు. మెగా జాబ్ మేళాకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాకు దాదాపు 8000 మంది హాజరు కాగా..దాదాపు 2500మంది ఎంపికయినట్లు తెలిపారు. ఇందులో స్పాట్‌లోనే 800 మందికి ఆఫర్ లెటర్లు అందించారు. మిగతా వారికి సోమవారం అందించనున్నట్లు వివరించారు. ఈ మెగా జాబ్ మేళా ముగింపు వేడుకల్లో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయన సతీమణి కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డితో పాటు నెల్లూరు రూరల్ నియోజకవర్గంఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిగారు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ గారు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన వారు ఆనందంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులతో ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు మాట్లాడుతూ.. ఈ జాబ్ మేళాలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వారి వారి విద్యార్హతలు తగ్గ ఉద్యోగం రావాలని కోరుకుంటున్నానన్నారు. మూడు నెలలకు ముందు నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు దక్కాయన్నారు. ఇప్పుడు 2500 మందికి ఉద్యోగాలు దక్కాయన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేసే సామాజిక సేవలో భాగంగా నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నా మన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ఆశయమన్నారు. **డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ..** ఇలాంటి ఎంపీ, ఎమ్మెల్యే దొరకడం అదృష్టమన్నారు. ఇంతపెద్ద ఈవెంట్‌ను అంతా తానై నడిపించిన అర్జున్‌రెడ్డికి, నీలిమాకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ జిల్లా వాసులకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో వేమిరెడ్డి దంపతులు కృషి చేస్తున్నారని వివరించారు. అనంతరం వివిధ కంపెనీలకు ఉద్యోగాలకు ఎంపికైనవారికి వేమిరెడ్డి దంపతుల చేతులమీదుగా 800 మందికి ఆఫర్ లెటర్స్ అందించారు.

